గ్రామాల్లో జన్మాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-జీకే వీధి : దామనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో భీమవరం, నల్లబెల్లి గ్రామాలలో సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో పీమ్ జన్.మన్ ప్రోగ్రాం(పీ వి టి జి స్కీం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ శాఖ జె ఈ జ్యోతిబాబు, ఎంపీటీసీ భీమరావు, పంచాయతి సెక్రటరీ కళ్యాణ్ కృష్ణ, హౌసింగ్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ పడల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

150 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ సర్కిల్లోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా ముందస్తు సమాచారం మేరకు వాహనాలను శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా టి యస్07.యు ఏ 3969 అనే వాహనంలో 150 కేజీల గంజాయిని, 100 గ్రాముల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా శనివారం చింతూరులోని ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాలను వెల్లడిస్తూ మహారాష్ట్రకు చెందిన అన్సర్ అలీ, యూనుస్ ముస్తాఫ్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు.ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రెడ్డి, మహారాష్ట్రకు చెందిన సంతోష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ 17 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. జూన్ మొదటి తారీకు నుండి రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతూరు సర్కిల్లో మొత్తం 16 కేసులు నమోదు చేసి 43 నందిని అరెస్ట్ చేసామని తెలిపారు. వారి వద్ద నుండి 1670 కేజీలు గంజాయిని,23 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. చింతూరు సబ్ డివిజన్ లో గంజాయి నిర్మూలన కోసం ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీస్ చెక్ పోస్ట్ 24 గంటలు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. కొత్త చట్టం ప్రకారం గంజాయి ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ అని దీనిలో దేవాలయం వారిపై ఇడియట్ ఒపెన్ చేస్తామని రాబోయే కాలంలో ఇతర రాష్ట్రాల సమన్వయం చేసుకొని గంజాయి తో ప్రమేయం ఉన్నవారిని పట్టుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్ మోతుగూడెం ఎస్ఐ గోపాల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో వ్యవసాయ రైతులకు 50% సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మధుసూదన్‌రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్, ఇంప్లిమెంట్స్, పవర్ వేడర్స్, స్ప్రేయర్, పంపు సెట్లు వరి కోత యంత్రాలు, పవర్ టిల్లర్స్ ట్రాక్టర్స్ 2-డబ్ల్యూడి, మరియు 4-డబ్ల్యూడి మొదలగు వ్యవసాయ యంత్ర పరికరాలు 50% సబ్సిడీ ద్వారా రైతులకు సరఫరా చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ట్రాక్టర్లు ను మోడల్స్ బట్టి రెండు లక్షల నుండి రెండు లక్షల 50 వేల వరకు వర్తిస్తుందన్నారు. పవర్ టీలర్స్‌కి లక్ష రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వబడుతుందన్నారు. మండలంలోని సన్న, చిన్న కారు రైతులు రైతు సేవ కేంద్రంలోద్వారా వ్యవసాయ ఉద్యోనవనం సహాయకులను, సంప్రదించి ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. రెండు, మూడు రోజుల్లో రాజ్మా సిక్కుళ్ళు, రైతు సేవా కేంద్రంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందని. మండల వ్యవసాయ అధికారి తెలపారు.

రోడ్డుకు అడ్డంగా నిలిచిన లారీ

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని కించుమండ సంత బయలులో నూతనంగా నిర్మిస్తున్న 516 ఈ హైవే రోడ్డుకు మధ్యన 16 చక్రాల లారీ నిలిచిపోవడంతో వాహన రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈనెల 23 న శుక్రవారం తెల్లవారుజామున లారీ మరమ్మతు గురై రోడ్డుకు ఆ డ్డంగా నిలిచిపోయింది. రెండు రోజులుగా రోడ్డుకు అడ్డంగా నిలిచిన లారీని మరమ్మతులు చేపట్టి వాహనాన్ని తీయకపోవడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రానికి అరకుకు ప్రధాన రోడ్డు ఇది కావడంతో ఈ రోడ్డు గుండా నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. అయితే రోడ్డుకు అడ్డంగా వాహనం నిలిచిపోయిన వెంటనే దానిని బయటికి తీసి పక్కు పెట్టడంలో నిర్లక్ష్యం చేయడం కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.

భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధింపుల వల్లే భారతి ఆత్మహత్య

ఎస్సై అరుణ్‌కిరణ్

విశాలాంధ్ర-చింతపల్లి: భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచు వేధింపులు తాళలేక కర్రి భారతి ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ అన్నారు. మంగళవారం స్థానిక నెయ్యిల వీధిలో నివాసం ఉంటున్న కర్రీ భారతి ఆత్మహత్యకు పాల్పడిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటనపై భారతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయగా భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచుల వేధింపుల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలిందన్నారు. ఆత్మహత్యకు కారకులైన భర్త మణికంఠ, అత్తమామలు వెంకటేష్, అచ్చమ్మ, ఆడపడుచు విప్పల వరలక్ష్మిలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-కొమరాడ : అక్రమంగా రాత్రిపూట తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నామని ఎస్సై కేనీలకంఠం తెలిపారు ఎస్సై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిన్న రాత్రి మాకు వచ్చిన సమాచారం మేరకు కోటిపాంనుండి ఆక్రంగా రెండు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని ఆయన తెలిపారు చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా ఎటువంటి రవాణాలు జరిపితే చట్ట పరంగా ఎంతటివారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. టాక్టర్లుపై కేసు నమోదు చేశామని తెలిపారు.

అర్ధమయ్యే రీతిలో విద్యాభోదన జరగాలి : ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర-దేవీపట్నం : ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటో తరగతి విద్యార్థి దశ నుండి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను, దేవీపట్నం మండలంలోని పెద్దభీంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా పాఠాలు బోధించుచున్నది అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా అమలు చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఈసందర్భంగా రెండు పాఠశాలల్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒకటో తరగతి నుండి బాల బాలికలకు అర్థమయ్యే రీతిలో మంచి చదువు చెప్పాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు టైం టేబుల్ ప్రకారం ప్రతిరోజు ఏఏ లెసన్స్ చెప్పింది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ అమలుచేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పాఠశాలలలో దోమలు ప్రబలకుండా పనికిరాని మొక్కలు తొలగించాలని ఆయన అన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు, బట్టలు అందజేసింది లేనిది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పిన చదువు విద్యార్థులకు అర్థమవుతున్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకూడదు

జాయింట్ కలెక్టర్ డాక్టర్. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారి పట్ల వివక్షత చూపించకూడదని హెచ్ఐవి ఎయిడ్స్‌కి గురికాకుండా ప్రజల్ని విద్యార్థిని విద్యార్థులను అవగాహన కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్. అభిషేక్ గౌడ పేర్కొన్నారు .యూత్ ఫెస్ట్ 2024-2025 లో భాగం గా శనివారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలన సంస్థ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకై ప్రజలును, విద్యార్థినీ విద్యార్థులను అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గవర్నమెంటు డిగ్రీ కళాశాల లోని విద్యార్థి విద్యార్థులతో పాడేరు గవర్నమెంటు డిగ్రీ కళాశాల నుండి చెక్ పోస్టు 5కె రెడ్ రిబ్బన్ రన్ (మారాథన్)నిర్వహించడం జరిగినది.ఈ 5కె రెడ్ రన్ మారథాన్ లో అబ్బాయిలు విభాగంలో మొదటి బహుమతి వంతాల రమేష్ రెండవ బహుమతి వంతల దెబో గెలుపొందడం జరిగింది.అలాగే అమ్మాయిలు విభాగంలో మొదటి బహుమతి ధనలక్ష్మి రెండవ బహుమతి కుమ్మిడి శాంతి పొందడం జరిగింది.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాజాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సి . జామల్ బాషా గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ సోకకుండా నియంత్రించుటలో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ,ఈ వ్యాధికి గురికాకుండా ఎప్పటికప్పుడు ప్రజల్ని ఈవ్యాధి సోకితే వచ్చే దుష్ప్ర పరిణామాలను, కలిగే నష్టాలపై అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉందని, కళాశాల లో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి వ్యాధి కి గురు కాకుండా చూడాలని పేర్కొన్నారు .అల్లూరి సీతారామరాజు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలన సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్, డిఎండిఓ చిరంజీవి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల వివక్షత చూపించకూడదని వారి పట్ల ప్రేమ అభ్యర్థి కలిగి వారికి మనోధైర్యం కలిగించి వారికి మంచి పౌష్టికాహారం అందిస్తూ సకాలంలో మందులు వాడుకునే విధంగా చూసే బాధ్యత మనందరిపైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

బేస్‌లైన్ టెస్ట్‌ను అధికారులు తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం : ఏజెన్సీలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాసామర్థ్యాలను తనిఖీ చేసేందుకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని 61 పాఠశాలలో బేస్ లైన్ టెస్ట్ ను నిర్వహించారు. మండలంలోని 61 పాఠశాల లో గల మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు గల సుమారు 2500 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మండలంలో జరుగుతున్న ఈ పరీక్షల నిర్వహణను మండల స్థాయి అధికారులు పరిశీలించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో పరీక్షలను తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంఈఓ(2)మల్లేశ్వర రావు పరిశీలించారు అలాగే పాత రామవరం, నెల్లిపూడిలో లో గల పాఠశాలలను సిడిపిఓ లక్ష్మి, లకొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏ టి డబ్ల్యూ ఓ. కృష్ణమోహన్ పెరల్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ పలు పాఠశాలలో పరీక్ష తీరును పరిశీలించారు.

డెంగ్యూ జ్వరంతో వారంలో ముగ్గురు మృతి

- 24 గంటల వ్యవధిలో ఇద్దరు తల్లి కూతురు మృత్యువాత
- శోకసంద్రంలో బట్లభద్ర... - భయం గుప్పిట్లో ప్రజలు -కానరాని నివారణ చర్యలు
- స్పందించని వైద్య ఆరోగ్య శాఖ
- ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన రోజున రెండు మరణాలు

విశాలాంధ్ర-కురుపాం/జియ్యమ్మవలస : డెంగ్యూ జ్వరంతో వారంలో ముగ్గురు మృతిచెందగా 24గంటల వ్యవధిలో తల్లి కూతురు మృత్యువాత పడటంతో బట్లభద్రలో విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే జియ్యమ్మవలస మండలంలోని బిత్రపాడు పంచాయతీ పరిధిలోని బట్లభద్ర గ్రామం డెంగ్యూ జ్వరంతో విలవిలలాడుతుంది. వైద్యంకోసం పార్వతీపురంలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా అక్కడే వైద్యం పొందుతూ మొదట అల్లు వెంకటరమణ(45) తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల తరువాత అదే లక్షణాలతో బాధపడుతున్న మేరువ దుర్గమ్మ(40)ను పార్వతీ పురం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.. నాలుగు రోజులు వైద్యం అందించే మెరుగైన వైద్యం కోసం విజయనగరం లో ప్రైవేటు ఆసుపత్రికి (మెడికవర్) రిఫర్ చేశారు.వైద్యసేవలు పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం ఆసుపత్రిలో ప్రాణాలు విడిచింది.కూతురు మేరువ చైతన్య (20)ను శ్రీకాకుళం ప్రైవేటు ఆసుపత్రి (మెడికవర్) రిఫర్ చేయగా శుక్రవారం సాయంత్రం 6: 30గంటలకు తుది శ్వాస విడిచారు. 24గంటల వ్యవధిలో తల్లి కూతురు మృత్యువాత పడటంతో ఆ కుటుంబం తోపాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన రోజున డెంగ్యూ మరణాలు జరిగిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎలాంటి స్పందన చూపకపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామంలో ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే వైద్య ఆరోగ్య శాఖ స్పందిస్తుందని మండిపడ్డారు. గ్రామంలో నివారణ చర్యలు, వైద్య శిబిరం ఏర్పాటు చేసి తమ ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

10 కేజీలు 200 గ్రాములు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల జాతీయ రహదారి 26 రోడ్ సమీపంలో గల 26 నెంబర్ జాతీయ రహదారిపై అనుమానాస్పద స్థితిలో కదిలాడుతున్న ముగ్గురు వద్ద నుండి 10 కేజీలు 200 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నారాయణరావు తెలిపారు తమకు అందిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపడుతుండగా రోడ్డు సమీపంలో. అనుమానాస్పద స్థితిలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పరిశీలించగా గంజాయి తో పట్టు పడినట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన ప్రవీణ్ కుమార్ మరియు శక్తి మురగాన్ అలాగే ఆంధ్రప్రదేశ్కు చెందిన వై సురేష్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు ఈ కేసును సాలూరు సీఐ పి రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో గ్రామసభలు విజయవంతం : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : శుక్రవారం ఒకేదప జిల్లాలోని 451 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గ్రామసభలను విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామ సర్పంచుల అధ్యక్షతన ఈగ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో జరిగిన స్వర్ణ గ్రామపంచాయతీ సభలలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకష్ణ, జిల్లాఅధికారులు, మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు రాజకీయ ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. గ్రామసభ నిర్వహణకు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీలు 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పన, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు ప్రతిపాదనలు చేసారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ నుండి వాటి పరిమాణం మేరకు సుమారు 50 నుండి 150 వరకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందని తెలిపారు. గ్రామ సభల నిర్వహణలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాలు పొందేవారి హక్కులు, అర్హతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహంచడం జరిగిందని, ఇప్పటికే మంజూరు చేసిన, పురోగతిలో ఉన్న పనులను గ్రామ సభల్లో చదివి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులు, కొత్తగా ఫీడర్ కాలువ నిర్మించుటకు,కొత్త పంట కాలవ నిర్మాణం, రైతుల భూముల్లో ఫార్మ్ పాండ్ నిర్మాణం, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు, పండ్ల తోటలలో రింగు ట్రెంచుల నిర్మాణం, పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కందకాలు త్రవ్వడం వంటి పనులకు ప్రతిపాదనలు స్వీకరించడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ పనులకు తీర్మానాలు చేయదంజరిగిందని ఆయన వివరించారు.

హెల్త్ సెంటర్‌ను కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణంలోని జగన్నాధపురంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఆప్రాంతంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోవడంతో పారిశుధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ఆరోగ్య కేంద్రం వద్ద ప్రతిరోజు పరిశుభ్రం చేసి ఫోటోలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

ఆశ్రమ పాఠశాలను డిప్యూటీ ఈవో సందర్శన

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల బుడగరాయ్ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పి.నారాయుడు సందర్శించారు. విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న మెనూ సక్రమంగా విద్యార్థులకు సప్లై చేయాలని, అదేవిధంగా 10వ, తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు విద్యా మెలకువలు అందించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం జరిపి స్కూల్ నిర్వహణపై చర్చించారు, పాఠశాల రికార్డులు, త్రాగునీరు ఆర్ఓ ప్లాంటును పరిశీలించారు. అనంతరం నారాయణగూడ జీపిఎస్ పాఠశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సీఎంఓ చిరంజీవిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పిఎస్ఎన్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-బలిజిపేట : కళాశాల విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ విద్యార్థులుగా తయారు కావాలని హెడ్ కానిస్టేబుల్ రమేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి కుమార్లు తెలిపారు. శనివారం నాడు మండల కేంద్రంలోని పిఎస్ఎన్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని,మాదకద్రవ్యాలు వాడడం వలన ప్రాణాలను కోల్పోతారని తెలియజేశారు. లైసెన్సు లేనివారు ద్విచక్రవాహనాలు నడప రాదని హెచ్చరించారు.లైసెన్స్‌ఉండి నాలుగు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విద్యార్థులకు ఏసమస్య ఉన్నా, ఎవరు ఇబ్బందులు పెట్టినా డయల్ నెంబర్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఎటువంటి చెడు అలవాట్లకు లోన్ అవ్వకుండా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మనీ, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కలెక్టరేట్‌కి డిడి కార్యాలయం బదిలీ : కలెక్టర్ ఆదేశాలు జారీ

విశాలాంధ్రబి-సీతంపేట : గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ చేయమని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని డిడి అన్నదొరై విశాలాంధ్రకు తెలిపారు. 2022వ సంవత్సరంలో సీతంపేట డిడి కార్యా లయం, శ్రీకాకుళం జిల్లాకు మార్పు చేయాలని జీఓ విడుదల అయిందని తెలిపారు. అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారు సీతంపేట ఐటిడిఏ హెడ్ క్వార్టర్‌లో డిడి కార్యాలయం అవసరమని లెటర్ పెట్టడంతో ఇప్పటివరకు కొనసాగించడం జరిగింది అన్నారు. ఐటీడీఏకు అనుబందంగా 1989 నుండి గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సేవలు అందిస్తుందని అన్నారు. డిడి కార్యాలయం పరిధిలో 47 ఆశ్రమ పాఠశాలలు మరియు 12 గురుకుల పాఠశాలలు, 16 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, నిర్వహించబడేవి. సీతంపేట, పాతపట్నం, మందసలో మూడు ఏటిడబ్ల్యూఓ కార్యాలయాలు, 20 సబ్ ప్లాన్ మండలాల్లో వసతి గృహాల పర్యవేక్షణ మరియు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, సిబ్బంది యొక్క విధులు, నిధులు వారి కార్యకలాపాలన్నీ సీతంపేట ఐటిడిఏ లో అనుబంధంగా ఉన్న డిడి కార్యాలయంలో జరిగేవి. 2022 సంవత్సరంలో జిల్లాల పునర్విభజన్లో పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడడంతో ఆ జిల్లా పరిధిలోకి నాలుగు మండలాలు సీతంపేట, భామిని, పాలకొండ, వీరఘట్టం ఏర్పాటు జరగడంతో డిప్యూటీ డైరెక్టర్ పరిధి విభజించడం జరిగింది. ఈ నేపథ్యంలోనే సీతంపేట డిడి కార్యాలయం శ్రీకాకుళం కలెక్టరేట్ కు బదిలీ జరుగుతుందని అధికారులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : మంత్రి

విశాలాంధ్ర-సాలూరు: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి వీలుగా నియోజకవర్గంలో అందుబాటులో ఉన్నప్పుడు ఇంటి వద్ద ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి.సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరు లో తన నివాస గృహంలో ప్రజలనుండి వచ్చిన వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపారు.పోడుపట్టాలు కావాలని కొందరు,పని ఒత్తిడి తగ్గించి జీతాలు పెంచాలని ఆశ, సిడబ్ల్యూ వర్కర్స్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే ఇళ్ల మంజూరు చేయమని వచ్చిన వారికి న్యాయం చేస్తామని చెప్పారు,డిగ్రీ వరకు చదువుకున్న దివ్యాంగుడు తనకు ఉద్యోగ అవకాశం కల్పించమని కోరగా సానుకూలంగా స్పందించారు.గిరిశిఖర గ్రామమైన మారయ్యపాడుకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించినందుకు గ్రామ యువత మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానని అన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు అందించాలి

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు అందించాలని అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్యజాస్పిన్ తెలిపారు. శనివారం పార్వతీపురం మండలం కవిటీబద్ర కెజిబివి బాలికల పాఠశాలను ఆమె తనిఖీచేసారు. వసతి గృహంలోగల వసతులు, సమస్యలు గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వారికి కావలసిన వైద్యసేవలు అందించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు కెజిబివి బాలికల వసతిగృహం తనిఖీ చేయడమైనదని ఆమె తెలిపారు. వసతిగృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న బోజనం, హాస్టల్ వసతి టాయిలెట్స్ తనిఖీచేసారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని అన్నారు.

ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-మక్కువ : ప్రస్తుతం ఉన్న సమస్యలతో పాటు మేజర్ పంచాయతీ మక్కువలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారని టిడిపి సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ నాయుడు తెలిపారు శనివారం ఆయన సాలూరులో మంత్రి సంధ్యారాణి నివాసం వద్ద కలిశారు ఈ సందర్భంగా గ్రామ సభలో మక్కువ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పేర్కొనడం అలాగే ఆ సమస్యలు గురించి మంత్రి సంధ్యారాణి దృష్టిలో కూడా పెట్టడం జరిగిందన్నారు మక్కువలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం చేస్తామన్నారని ఆయన వివరించారు మండల కేంద్రంలోని వైరి సాగరాన్ని అభివృద్ధి చేసి ముత్యాలు స్మృతి వనంగా మార్చేందుకు తోడ్పాటు అందించాలని మంత్రిని కోరామని ఆయన తెలిపారు చెప్పిన ప్రతి అంశానికి తోడ్పాటు అందిస్తామని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

పదోతరగతిలో మంచి మార్కులు సాధించాలి

విశాలాంధ్ర-బలిజిపేట : పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడాప్షన్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారి 1సామల సింహాచలం ఉద్బోధించారు. శనివారం ఆయన బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా ప్రేరణ తరగతి నిర్వహించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకు ఇప్పటినుంచే కష్టపడి చదవాలని ఉద్బోధించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు చేపడుతున్నట్లు ఎంఈవో తెలిపారు.

తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్స్ అనేకమందిని తొలగించడం దుర్మార్గమైన చర్యని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ బి.వి.రమణ, సీఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ విమర్శించారు. విద్యాశాఖ పరిధిలోని కేజీబీవీ లో పనిచేస్తున్న వంట మనుషులు, నైట్ వాచ్ ఉమన్ లు, కంప్యూటర్ ఇనస్ట్రక్టర్లను జిల్లాలో వివిధ ప్రాంతాలలో తొలగించారని ఇలాంటి చర్యలు ఈ ప్రభుత్వానికి మంచివి కాదని హెచ్చరించారు. గత ప్రభుత్వాన్ని అనేక సందర్భాల్లో విమర్శించినటువంటి ఈ ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు అదే పద్ధతుల్లో కక్ష సాధింపులకు, తొలగింపులకు పాల్పడడం మానుకోవాలని హితవు పలికారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వివిధ ప్రాంతాలలో తొలగించిన వారి జాబితా తో కూడిన వినతిపత్రాన్ని శనివారం మన్యం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో కేశవ నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఫెడరేషన్ నాయకులు ఎం కుమారి, ఎస్ ఉష, కాంతమ్మ పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని దయానిధిపురం గ్రామ పంచాయతీలోని దయానిధిపురం, పూనుబుచ్చెంపేట, జయంతి రాయపురం గ్రామాల్లో సర్పంచ్ తెంటు రామారావు ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులో క్లోరినేషన్ కలిపే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ విస్తరణ అధికారి, వైద్యుల ఆదేశాలమేరకు కార్యక్రమాన్ని నిర్వహించామని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి తాడేల అశోక్, సచివాలయ ఏఎన్ఎం దాసరి పార్వతి, ఆశా కార్యకర్త రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలో మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మండల పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ తెలిపారు.

బేస్ లైన్ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన ఎంపీడీవో...

విశాలాంధ్ర-వై రామవరం : మండలం లో పలు పాఠశాలల్లో జరుగుతున్న బేస్ లైన్ పరీక్షల కేంద్రాలను శనివారం ఎంపీడీవో కె.బాపన్న దొర తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీ డిఎ పిఓల ఆదేశాలతో మండలంలోని దేవరమడుగుల, పెద ఉలెంపాడు ఎంపీపీ పాఠశాలలు, చవిటీదిబ్బలు, యఱ్ఱంరెడ్డిపాలెం జీపీఎస్ పాఠశాలలు, దాలిపాడు, కోట ఆశ్రమ పాఠశాల ల్లో విద్యార్థుల బేస్ లైన్ పరీక్షలను తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు.

ఆశ్రమ పాఠశాలను తహసిల్దార్ తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం : మండల కేంద్రమైన గంగవరంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలనుపరిశీలించారు. పాఠశాల వంట సాలను తనిఖీ చేశారు. శానిటేషన్ నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల బయట ఉన్న వర్షపు నీరు నిల్వ పరిశీలించి వెంటనే తొలగించేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఇంజనీరింగ్ అధికారు లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మూడో తరగతి నుండి 8వ తరగతి నిర్వహించిన బేస్ లైన్ పరీక్షను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న పాలకులు, అధికారులు

గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి

విశాలాంధ్ర-చింతపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పాలకులు అధికారులు నీరుగారిస్తున్నారని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభల సందర్భంగా మండలంలోని చౌడుపల్లి పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ గెమ్మేల లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వామపక్షాల ఒత్తిడి వల్ల ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి జిల్లాలో లక్షలాదిమంది ఉపాధి హామీ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న పాలకులు ఈపథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉపాధి పని అడిగిన కూలీలకు 15 రోజుల్లో పని కల్పించడంతో పాటు, పనిచేసిన ఉపాధి కూలీలకు 15 రోజుల్లో డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. పని ప్రదేశంలో టెంటు వేసి, తాగటానికి మజ్జిగ, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. కానీ పని ప్రదేశంలో అవేవీ ఏర్పాటు చేయకపోగా, చేసిన పనికి నెలలు, గడుస్తున్నా ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించడంలో పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రాలలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు సకాలంలో పనులు, చేసిన పనులకు15 రోజుల్లో డబ్బులు చెల్లించాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2024- 25 ఏడాదికిగాను గ్రామ సభ ద్వారా గుర్తించిన సిమెంటు రహదారులు మురుగు కాలువలు, పంట కాలువలు, మట్టి కట్టలు, ల్యాండ్ లెవెలింగ్, చెక్ డ్యాములు, త్రాగునీటి సమస్య, అంగన్వాడి, సామాజిక భవనాల నిర్మాణం, చెరువు పూడిక తీత తదితర పనులపై గ్రామ సభలో తీర్మానాలు చేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. చౌడుపల్లి పంచాయతీలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామ ప్రజలు, గ్రామసభకు హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు దేపూరు వెంగలయ్య, గొల్లూరి మంగు, మాజీ ఎంపీటీసీ ఆరడ వీరబాబు, మాజీ సర్పంచ్ సాగిన కృష్ణ పడాల్, వైకాపా నాయకుడు గెమ్మేల సింహాచలం, వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, డిప్యూటీ తహసిల్దార్ రాజ్ కుమార్, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, వీఆర్పీలు, వెలుగు సిబ్బంది, వ్యవసాయ అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నేడు లఖ్ పతి దీదీ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : లఖ్ పతి దీదీ కార్యక్రమం ఆదివారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రధాన మంత్రి మహారాష్ట్రలోని జలగాన్ గ్రామంలో ప్రారంభిస్తారని, దీనిని వీడియో కాన్ఫరెన్స్ విధానంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రములలో, అన్నీ జిల్లాలు, మండలాలలో మండల సమాఖ్య కార్యాలయాలలో ప్రత్యక్ష ప్రసారంగా మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొనుటకు ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. లఖ్-పతి దీదీ అంటే ఒక లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక కుటుంబ ఆదాయాన్ని ఆర్జించే ఒక స్వయం-సహాయక సంఘం సభ్యురాలు అని ఆయన వివరించారు. సగటు నెలవారీ ఆదాయం పది వేల రూపాయలు మించి ఉండేటట్టు, తద్వారా ఇది స్థిరంగా వుండేటట్లు చూడడం ధ్యేయమని అన్నారు. లఖ్ పతి దిదిగా తయారు అగుటకు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని ఆదాయ అభివృద్ధి పెంపొందించు కొనుటకు వివిధ పథకాలు ద్వారా పేద మహిళలకు ఆర్థిక సహాయం అందించుట జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. సామర్థ్యం గల లఖ్ పతి దిది క్రింద స్వయం సహాయక సంఘాలలో ఉన్న పేద మహిళలందరిని లక్షాధికారులుగా చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతగా ప్రతి గ్రామ సంఘానికి 5గురు చొప్పున జీవనోపాదులను మెరుగుపరచి లక్షాధికారు లుగా చేయుటకు ఉద్దేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మహిళా సంఘాల సభ్యులుగా ఉన్న వారిని వచ్చే 5 సంవత్సరాల్లో 20.36 లక్షల మంది సభ్యులను లక్షాధికారులుగా చేయడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వచ్చే 5సంవత్సరాల్లో 15 మండలాలలో 46,273 మంది సభ్యులకు లక్ష రూపాయిలు ఆదాయం వచ్చేటట్టు వారికి వివిధ రకాల ఋణ సదుపాయం కల్పించి జీవనోపాది కార్యక్రమాన్ని పెంపొందించి తద్వారా లక్షాధికారులుగా చేయుటకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం జరిగే కార్యక్రమంలో 5212 మంది సభ్యులకు రూ.56.64 కోట్లు బ్యాంకు లింకేజిగా, 124 మంది సభ్యులకు సి.ఐ.ఎఫ్ క్రింద, రూ.60 లక్షలు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద 117 మందికి రూ.8.90 కోట్లు వెరసి 5453 మందికి రూ.66.14 కోట్లు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఐదు గురు ఉత్తమ సభ్యులకు, ఐదు గ్రామ సమాఖ్యలకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఎఱ్ఱ బొమ్మల రహదారికి మోక్షమెప్పుడు

ఎఱ్ఱ బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : ఎఱ్ఱ బమ్మల రహదారికి మోక్షమెప్పుడని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా, పెద్దగెడ్డ నుంచి సాడిక మీదుగా ఎఱ్ఱ బొమ్మల ప్రధాన రహదారి సమస్య మాత్రం పాలకుల, అధికారుల కంటికి కనిపించక పోవడం దురదృష్టకరమన్నారు. నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న గొడ్డేటి దేముడు ప్రారంభించిన ఈ రహదారి నిర్మాణాన్ని తరువాత వచ్చిన కాంగ్రెస్, తెదేపా, వైకాపా ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. గతంలో ఈ మార్గం గుండా కొండవంచుల వరకు ఆర్టీసీ సర్వీస్ తిరిగేదని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అభివృద్ధిలో దూసుకు పోతున్నాం అని చెప్పుకునే ప్రభుత్వాలు పాలకులకు ఈ పరిస్థితి కనిపించదా, అని ఆయన ప్రశ్నించారు. కుదుపు సింగి కూడలి నుంచి అటు శరభన్నపాలెం వరకు, ఇటు కొమ్మంగి మీదుగా పెద్దగెడ్డ వరకు తారు రోడ్డు నిర్మించిన పాలకులు, అధికారులకు గడచిన కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఎఱ్ఱ బొమ్మల రహదారి దుస్థితి కనిపించక పోవడం దురదృష్టకరమన్నారు. నాడు కాంగ్రెస్‌లో మంత్రిగా ఉన్న పసుపులేటి బాలరాజు, తెలుగుదేశంలో శాసనసభ్యులుగా ఉన్న గడ్డి ఈశ్వరి, వైకాపా ప్రభుత్వంలో అరకు పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్న గొడ్డేటి దేముడు కుమార్తె మాధవిగాని, పాడేరు శాసనసభ్యురాలుగా ఉన్న కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి గాని అధ్వానంగా ఉన్న ఈ రహదారిని పునర్ నిర్మించాలని గాని, కనీసం మరమ్మత్తులు చేయాలన్న ఆలోచనగానే చేయలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రాలలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఎఱ్ఱబొమ్మల రహదారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయడంతో పాటు రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

పొలంబడిలో విత్తనశుద్ధిపై అవగాహన : వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : రైతులు విత్తనాలను వేసుకునే ముందు మేలైన రకాలను ఎంపిక చేసుకుని విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే విత్తనాలు నాటుకోవాలని లేదా నారు శుద్ధి చేసుకుని నాటుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. పెదకంచూరు గ్రామంలో నిర్వహించిన మేలైన వ్యవసాయ పద్ధతుల పొలంబడి కార్యక్రమం నాల్గవ వారంలో భాగంగా మాట్లాడారు. సీజన్ దాటకుండా అధిక దిగుబడి పొందాలంటే మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని బీజామృతంతో లేదా సుడోమోనాస్ లేదా ట్రైకోడెర్మా అటువంటి వాటితో లేదంటే కార్బన్డిజం మ్యాంకోజబ్ వంటి మందులలో ఏదో ఒకదానితో విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. మందు బాగా విత్తనానికి పట్టినంతవరకు నీడలో ఆరబోసుకుని నాటుకుంటే నెలరోజుల దాకా తెగుళ్లు రాకుండా ఉండడమే కాకుండా పంట ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. నారు తీసి వేళ్లను పై మందులలో ఒక దానిని నీటిలో కలిపి వేర్లు మునిగి ఉండేటట్టుగా ఒక గంట పాటు ఉంచి నాటుకోవచ్చని తెలిపారు. అనంతరం వరుసలలో వేసిన చోడి పంటకు గత వారం పొలంబడిలో తయారుచేసిన ద్రవ జీవామృతాన్ని పోయించారు. ద్రవ జీవామృతం వెయ్యటం వలన భూమిలో జీవ వైవిధ్యం పెరిగి బ్యాక్టీరియా వృద్ధి చెంది పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలను అందేటట్లు చేస్తుందని తెలిపారు. గట్లపై కంది విత్తనాలు నాటుకోవాలని తెలియజేస్తూ కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కంది విత్తనాలను ప్రభుత్వం 90% రాయితీపై ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా రైతులు అందిస్తుందని తెలిపారు. ఈఅవకాశాన్ని గిరిజన రైతులందరూ నియమించు కోవాలని కోరారు. తదుపరి కత్తెర పురుగు నివారణ కొరకు మొక్కజొన్న మొవ్వులో గతవారం పొలంబడిలో తయారుచేసిన పంచ పత్ర కషాయాన్ని వేయించారు. అనంతరం చాపరాయివలస కన్నయ్య వలస గ్రామాలలో పత్తి మరియు వరి పంటలను పరిశీలించి వాటిలో పక్షిస్థావరాలను ఏర్పాటు చేశారు. పక్షిస్థావురాళ్ల ఏర్పాటు చేయడం ద్వారా పక్షులు వాటిపై వాలి పంటలో ఉన్న పురుగులను తినివేస్తాయని తద్వారా పురుగు ఉధృతి బాగా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ హరిత నిధులు సురేష్ కుమార్ విజయ్ రాజు గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

రెండు గంటల పాటు కుండపోత వర్షం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో శనివారం కుండపోతగా వర్షం కురిసింది. ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు ఏకధాటిగా భారీ వర్షం కురవడంతో సీలేరు జెన్‌కో కాలనీలో కాలువలు ఉధృతం ప్రవహించాయి. అల్లూరివీధి, దుర్గావీధిల్లో లోతట్టు ప్రాంతంలో వర్షం నీరు ఇళ్లలోకి రావడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే దారకొండ, దుప్పులవాడ పంచాయతీల్లో కూడా భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా రోజువారీ కూలీలకు ఉపాధి లేక ఇళ్లకే పరిమితమయ్యారు. వర్షం కారణంగా సప్పర్లలో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

మన్యం జిల్లాలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలి

జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయాన్ని, సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వైద్యసేవల గూర్చి తీశారు. అనంతరం పార్వతీపురం మండలంలోని వెంకంపేటగ్రామంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలో పాల్గొని కార్యక్రమాలను గూర్చి వివరించారు. ప్రజలకు కావలసిన అన్ని అంశాలను గ్రామసభలో ప్రతిపాదించి ఆమోదించా లన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులతో వైద్య సేవలు గూర్చిమాట్లాడారు. అక్కడ వైద్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మన్యం ప్రాంతంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలని ఆదేశించారు. తదనంతరం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పాలకొండ బ్లడ్ బ్యాంక్ కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. జిల్లాకు విచ్చేసిన మంత్రికి కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎంఎన్ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ శోభికా, ఎమ్మెల్యేలు బోనెల విజయ్‌చంద్ర, నిమ్మక జయకృష్ణ, తోయక జగదీశ్వరి, జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, శాసనసభ్యులు బోనెల విజయ్‌చంద్ర, రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయపార్వతి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, ఐటిడిఏ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహన్, జిల్లా నోడల్ అధికారి డాక్టరు మంతిని వినోద్ కుమార్, జిల్లా ఆర్ బి ఎస్ కె అధికారి డాక్టరు రఘు, జిల్లా ఎపిడామాలజిస్టు డాక్టర్ శ్రీధర్, తదితర జిల్లా అధికారులు, మండల అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు మారిషస్ పైనాపిల్ మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట : మన్యంలో గిరిజన రైతులకుపైనాపిల్ పంటలో లిమారిషస్‌లి అనే కొత్త రకం పైనాపిల్ మొక్కలను సీతంపేట, భామిని మండలాల్లో ప్రయోగాత్మకంగా గిరిజన రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఐటిడిఏ పీవో వి.వి.రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట, భామిని మండలాల్లో 110 ఎకరాల విస్తీర్ణంలో ఎస్పిఎ టు టిఎస్ ఎస్ పథకం క్రింద 90 శాతం రాయితీతో గిరిజన రైతులకు ఈ మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం కింద ఎంపికైన రైతుకి ఎకరాకి 8000 పైనాపిల్ మొక్కలు, దాంతోపాటు ఎరువులు, చేతిపంపులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గరిష్టంగా ఒక రైతుకు ఒక ఎకరాకు మాత్రమే ఇవ్వబడును.ఈ పథకంపై ఆసక్తి కలిగిన రైతులు వారి భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రైతు ఫోటోతో దగ్గరలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రంలో ఆగస్టు 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు తప్పని డోలి మోతలు

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలం ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు నేటికీ డోలిమోతలు తప్పడం లేదు. మైదాన ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకోవాలంటే 15 కిలోమీటర్ల మేర కాలినడకన రోగులను డోలిపై తీసుకురావలసిన దుస్థితి నేటికీ కనిపిస్తుంది. మండలంలోగల గొట్టూరు పంచాయతీ రిట్లపాడు గ్రామ గిరిజనులు అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన వృద్ధుడను డోలీలతో మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం సోషల్ మాధ్యమాలలో హల్చల్ చేస్తుంది .ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు రహదారి సౌకర్యాలు లేకపోవడంతో డోలిమోతలే శరణ్యమవుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సౌకర్యము లేని గిరిజన ప్రాంత వాసులలో అనారోగ్యం బారిన పడితే అంబులెన్సు కూడా ఆ గ్రామాలకు వెళ్ళలేని దుస్థితి ఉండడం తోపాటు ఫీడరంబులెన్సులు కూడా వెళ్లేందుకు రహదారి సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రిట్లపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తూ డోలి మోతల దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వారు పడుతున్న హృదయవిదారక సంఘటనలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడం వినిపించింది శనివారం ఉదయం రాళ్ల రప్పల మధ్య అనారోగ్యముతో బాధపడుతున్న వృద్ధుడను తట్టలో పెట్టి డోలీలు ద్వారా తీసుకువచ్చే దృశ్యాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ గిరిజన గ్రామాలకు రహదాని సౌకర్యం కల్పించాలని రిట్లపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు కోరుతున్నారు.

గ్రామసభలో పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకారణ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలంలో 12 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని అధికారులు ప్రజలకు వివరించి చెప్పారు.ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు లబ్ది పొందే లాగా పనులు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు తమ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ కార్డు పొందేలా చూసుకోవాలన్నారు. ఉపాధి హామీ కార్డు లేనివారు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గానే లేనియెడల నేరుగా ఉపాధి హామీ ఆఫీసులోనే అధికారవారిని సంప్రదించాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ వ్యవస్థను, ఏర్పాటు చేసుకోవడానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొంత సొమ్మును కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వంట గ్యాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ మహిళలు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లోని వెలుగని విద్యుత్ దీపాల కొరకు ఇష్టమేసన్ రూపొందించి కొత్త లైట్ల పునరుద్ధరణ కొరకు గ్రామ సభల్లో తీర్మానం చేసుకొని అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ సభల ద్వారా మారుమూల ప్రాంతంలోని పేరుకుపోయిన సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కొరకు ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి వాటి మంజూరు కొరకై ప్రభుత్వం దృష్టిలో పెట్టడానికి సాధ్యపడుతుందని అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సభల్లో పలు పంచాయతీలోని సమస్యలు అధికారులకు ప్రజలు దరఖాస్తుల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ గ్రామ సభలకు పలువురు అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగాను పాల్గొని గ్రామసభలను విజయవంతంగా ముందుకు నడపడంలో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు పంచాయతీ స్థాయిలోని అధికారులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు ఫిర్యాదు మేరకు విచారణ

విశాలాంధ్ర-కొమరాడ : ఉలిపిరి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించినట్లు ఐటిడిఏ డిప్యూటీ డిఇఓ సుగుణ అన్నారు. శనివారం మండలంలోని ఉలిపిరి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ వసతి గృహంలో ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు విచారణ నిర్వహించారు. ఈ విచారణకు మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో కమిటీ ఏర్పాటుతో విచారణ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయురాలు తమకున్న సమస్యపై జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి సంధ్యారాణికి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మంత్రి ఆదేశాల ప్రకారం కమిటీ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు కమిటీ సభ్యులు వసతి గృహానికి వచ్చి ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. వసతి గృహంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మీసాల సుజాత తనకు రావలసిన జిపిఎఫ్ లోను చేయించేందుకు లంచం అడిగారని ఆమె ఫిర్యాదు చేశారు. దీంతోపాటు ఆమె ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికే మీడియా ముఖం ద్వారా కలెక్టర్ మంత్రి వద్ద చెప్పిన విషయం తెలిసిందే. ఈ విషయాలు అన్ని నిజమా కాదా అన్న ఉద్దేశంతో కలెక్టర్ మంత్రి ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు పాఠశాలలకు వచ్చి విచారణ చేపట్టారు. ఆమె పెట్టుకున్న లోన్ ఎంతవరకు సక్రమంగా ఉందా లేదా ఆమె తప్పుడు ఆరోపణలు చేశారా అని వివరాలను కమిటీ సభ్యులు సేకరించారు. అనంతరం పాఠశాలలో ఉన్న తోటి ఉపాధ్యాయులు తో కూడా విచారణ చేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. విచారణలో బయటపడ్డ విషయాలను నివేదికల రూపంలో జిల్లా కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విచారణలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా ప్యాకెట్లతో పట్టుబడ్డ వ్యక్తి

విశాలాంధ్ర-మక్కువ : మండల కేంద్రంలోని రెల్లి వీధికి చెందిన దేవుపల్లి వినోద్ (30) అనే వ్యక్తి వద్ద 50 నాటు సారా ప్యాకెట్లు పట్టుబడ్డాయని ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. పట్టుబడ్డ 50 నాటు సారా ప్యాకెట్లు(5 లీటర్లు) పట్టుకొని సీజ్ చేశామని పట్టుబడ్డ వ్యక్తి పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయండి

విశాలాంధ్ర-కురుపాం : ఏజెన్సీ ముఖద్వారం మూలిగూడ జంక్షన్ నుండి లోవముతా గిరిజన గ్రామాలు కు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆటో వర్కర్ యూనియన్ వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మూలిగూడ జంక్షన్ నుంచి మూలిగూడ వరకు కుప్పలు రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే బీరు పాడు రహదారిలో కూడా జంగిల్ క్లియరెన్స్ చేయాలని కోరారు.గంగులు, క్రృష్ణ, రంజిత్, కోటి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

26న వాహనాల వేలం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పలు ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన ద్విచక్ర వాహనములు బహిరంగ వేలం నిర్వహించుటకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 26న వేలం వేయడం జరుగుతుందని స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి నరసింహమూర్తి తెలిపారు. ఆసక్తి కలవారు డిపార్టుమెంటు నిర్ణయించిన దరావతు రూ.1000/- ముందుగా చెల్లించి టోకెన్ తీసుకొని సోమవారం 11 గంటలకు పార్వతీపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో జరుగు వేలం పాటకు హాజరు కావాలని కోరారు.

దీర్ఘకాలంగా పనిచేస్తున్న కూనవరం రేంజ్ ఆఫీసర్ బదిలీ చేయండి

డీఎఫ్ఓకు ఎన్డీఏ నాయకుల వినతి

విశాలాంధ్ర-చింతూరు : దీర్ఘకాలంగా కూనవరం రేంజ్ ఆఫీసర్గా పనిచేస్తున్న వెంటనే బదిలీ చేయాలని ఎన్డీఏ నాయకులు చింతూరు డీఎఫ్ ఒ కు వినతి పత్రం అందించారు. ఆ వినతి పత్రంలో రేంజ్ ఆఫీసర్ గిరిజన ప్రజల్ని ఇబ్బంది కలిగిస్తునందున ఇక్కడ నుండి బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి పాయం వెంకయ్య, మండల బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, యస్.డి అసిఫ్, జనసేన నాయకులు మడివి రాజు తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా ఉపాధి హామీ గ్రామసభలు

- అన్ని గ్రామాలకు సమాచారం చేరవేయకుండా గ్రామసభలా...
- ఉపాధి హామీ గ్రామ సభలకు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు సంబంధం ఏమిటి?
- ప్రజాసేవకు భంగం తప్ప అంటున్న సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ధనంజయ్

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ సభలు తూ తూ మంత్రంగా జరగడం వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ అన్నారు.. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించిన సందర్భంగా తాజంగి పంచాయతీ కేంద్రంలో కేంద్రంలో నిర్వహించాల్సిన ఉపాధి హామీ గ్రామసభ శుక్రవారం రెండవ సచివాలయం కోరుకొండ గ్రామంలో నిర్వహించారు. ఈ గ్రామ సభకు హాజరైన ధనుంజయ్ పలు అంశాలపై మండల ప్రజా ప్రతినిధులు, పంచాయితీ పాలకవర్గ అధికారులను ప్రశ్నిస్తూ ఉపాధి హామీ గ్రామసభ నిర్వహణకు సంబంధించి అనేక అంశాలు జోడించి ఉన్నారని వాటిని ఉపయోగించుకోవటానికి ప్రజలందరూ భాగస్వామ్యం అయితేనే గ్రామ సభ వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. అటువంటిది అన్ని గ్రామాల ప్రజలకు సమాచారం ఎందుకు చేరవేయకుండా తూ తూ మంత్రంగా గ్రామ సభలో నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభల వల్ల ప్రజలకు జరిగే ఉపయోగాలు ఏంటో అవగాహన కల్పించి అధిక సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలను భాగ్యస్వామ్యం చేస్తే అనేక సమస్యలు వెలుగులోకి వచ్చి ఉండేవన్నారు. గత ఐదేళ్లుగా పేరుకే గ్రామసభ తప్ప ప్రజలకు మేలు చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. ఉపాధి హామీ గ్రామ సభ అంటే లబ్ధిదారులకు ఏ విధమైన లాభాలు ఉన్నాయి, ఇంకా ఏమి చేస్తే మెరుగ్గా ఉంటుందని చర్చించిన తర్వాత జరగబోయే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని, అన్ని గ్రామాలకు సమాచారం ఇవ్వకుండా తూ తూ మంత్రంగా ఒక్కరోజులో మమ అనిపిస్తే ఏం ప్రయోజనం అని, విషయం తెలియక రాని గ్రామాల ప్రజల సమస్యలు తీరేది ఎట్లా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఏ ఏ సమస్యలపై అర్జీలు వచ్చాయి, అందులో ఏ ఏ సమస్యలు పరిష్కారం అయ్యాయి. మిగతా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదు. అన్న విషయాలు కనీసం చర్చించకపోవడం గ్రామసభ నిర్వహణ విధానం కాదని నిలదీశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర బడ్జెట్లో బిజెపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే చాలా తక్కువ కేటాయించిందని, ఒకపక్క సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీరెట్లు 400కు పైగా పెంచాలని, కనీసం 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తుంటే మరో ప్రక్క ప్రభుత్వం ఉపాధి హామీ బడ్జెట్ ఆశించినంత కేటాయించలేదని విమర్శించారు దానికోసం కూటమిలో ఉన్న పార్టీలు ఏవి ప్రశ్నించడం లేదని ఇది ప్రజలకు నష్టం తప్ప పార్టీ నాయకులకు కాదన్నారు. అందుకోసం ఒకపక్క ఉపాధి హామీ పథకాన్ని ప్రోత్సహిస్తూనే మరో ప్రక్క ఈ పథకానికి తూట్లు పొడిచే కార్యక్రమం కేంద్రంలోని కూటమి ప్రభుత్వం చాప కింద నీరులా ప్రయత్నిస్తుందని అన్నారు. అత్యధిక గ్రామాల్లో ముఖ్యంగా పంట కాలువలు సమస్య ఉందని, చెక్ డ్యాం మరమ్మతులు, ఇందులో తాజంగి జలాశయం లోని కుడి, ఎడమ కాలువలు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు జరిగితే వందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గ్రామాల్లో స్కూల్ బిల్డింగుల మరమ్మత్తులు ఉన్నాయి, అంగనవాడి భవనాలే లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి, సిసి రోడ్లు, మురుగు కాలువల సమస్య చాలా ఎక్కువే ఉందని ఇలాంటప్పుడు అన్ని గ్రామాలకు సమాచారం చేరవేయకుండా గ్రామ సభ నడిపితే ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి పనులు అందుతాయి అని మండిపడ్డారు. పెద్ద పంచాయతీ అయిన తాజంగి పంచాయతీ కేంద్రంలో గ్రామసభ నిర్వహించకుండా రెండవ సచివాలయం పరిధి శివారు గ్రామంలో నిర్వహించడం వల్ల చాలామంది ఉపాధి లబ్ధిదారులు రాలేదని, ఇది పంచాయతీ పాలకవర్గం చేసిన పెద్ద తప్పు అని నిలదీశారు. సభలో పలు గ్రామాల పెద్దల నుండి ఈ వ్యతిరేకత ఎక్కువగా వచ్చిందని, గత ప్రభుత్వం నుండి ఇప్పటిదాకా ఎప్పుడు తాజంగి పంచాయతీ కేంద్రంలో పద్ధతిగా గ్రామసభ నిర్వహించకపోవడం మండల ప్రజా పరిషత్ ప్రతినిధి మరియు పంచాయితీ పాలకవర్గం నిర్లక్ష్యమని దానివల్ల చాలా గ్రామాల లబ్ధిదారులు పనులు చేయించుకునే అవకాశాలు కోల్పోయారన్నారు. దీనికి పంచాయితీ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పాలని లవ్ చేశారు. ఉపాధి హామీ గ్రామ సభలకు సంబంధం లేని అంగన్వాడీలు, ఆశా వర్కర్లను వారి విధులకు భంగం కలిగించి గ్రామ సభలో కూర్చోబెట్టడం వల్ల వారి సేవలు ప్రజలకు అందకుండా ఆటంకం కలిగించారని ఇది చాలా తప్పుడు విధానమని ఇంకెప్పుడు ఇటువంటి కార్యక్రమాలకు వారిని ఉపయోగించకూడదని డిమాండ్ చేశారు. గ్రామ ఉమ్మడి అభివృద్ధి పనులకే కాకుండా రైతుల వ్యక్తిగత వ్యవసాయ పనుల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పనులు కల్పిస్తే పేద, మధ్య తరగతి రైతులందరికీ కాస్తో కూస్తో ఆర్థిక అభివృద్ధి తో పాటు వ్యవసాయ అభివృద్ధి కూడా జరుగుతుందని ఆ విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జరిగిన గ్రామసభలు సమస్యలపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార పార్టీల నాయకత్వ ప్రచారానికి ఉపయోగపడినట్టుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాజంగి, బాసింగి కొత్తూరు, వంతమామిడి ఇంకా పలు గ్రామాల పెద్దలు బోనంగి లింగమూర్తి ,బోనంగి పెద్దబ్బాయి పడాల్, కూడా రాజేష్, కీముడు నాగేశ్వరరావు, కావేర్ల గణపతి మొదలైన పలువురు గ్రామసభ నిర్వహణపై పాల్గొని నిలదీశారు. కార్యక్రమంలో ప్రజల అరకొరగా పాల్గొన్నారని ఆయన తెలిపారు.

గాడి తప్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ... పర్యవేక్షణ లోపం... ప్రజలకు శాపం

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రజల వద్దకు పాలన అందించాలని గత ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకోవచ్చి ప్రజలకు ప్రభుత్వ సేవలు ప్రజల ముందు ఉంచింది. ఒక్కొక్క సచివాలయంకి పదిమంది ఉద్యోగులను నియమించి సేవలను సులభతరం చేసింది. అయితే ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ అనంతగిరి మండలంలో గాడి తప్పినట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి ముఖ్యంగా పర్యవేక్షణ లోపం కారణంగా గాడి తప్పినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా సమయపాలన డ్రెస్ కోడింగ్ వంటివి జరగట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి శనివారం కాశీపట్నం ఎన్ ఆర్ పురం సచివాలయాలు 11 అయినా తెర్చుకోకపోవడం విమర్శలకు బలము చేకూర్చినట్లు అయింది చిలకల గడ్డ సచివాలయం సందర్శించగా అక్కడ ఒక్క తలయారి మినహా ఎవరు లేకపోవడం అనంతగిరి మండలం లో ప్రజల నుంచి వస్తున్న విమర్శలు నిజమే అన్నట్లు అర్థమవుతుంది అయితే దీని అంతటికీ కారణం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ విధంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది ఎప్పటికప్పుడు గ్రామ సచివాలయాలను అధికారులు సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులు ఉన్నది ఉన్నట్లు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తే కాస్త సచివాలయ వ్యవస్థ బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ వంటివి సచివాలయాల్లో ఏర్పాటు చేస్తే వారు ఏ సమయానికి వీధుల్లోకి వస్తున్నది ఉన్నతాధికారులకు స్పష్టం అవుతుందని అయా గ్రామస్తులు పేర్కొంటున్నారు ప్రభుత్వ ఉద్దేశం మంచిదైనప్పటికీ గ్రామస్థాయి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరుగారిచే విధంగా విధులకు డుమ్మా కొట్టడం నిర్లక్ష్యంగా విధుల్ని నిర్వహించడం వంటివి తగ్గుతాయని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ ను వివరణ కోరగా సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా సచివాలయం వదిలి బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో సంతకం చేసి వెళ్ళాలని అలాగే డ్రెస్ కోడ్ కూడా పాటించాలని స్పష్టం చేశారు.

ప్రజాప్రతినిధులకు శాలువాతో సత్కారం

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో

గల కొత్తూరు పంచాయతీ కేంద్రంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులను శాలువాతో సచివాలయ సిబ్బంది సత్కరించారు. కొత్తూరు సర్పంచ్ సారా సీతయ్య, ఉపసర్పంచ్ గాలి నరసింహమూర్తి (నరేంద్ర)లను శాలువాతో సత్కరించి పంచాయతీ సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా తమకు అందించాలని కోరారు. సత్వరం పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని సిబ్బంది హామీ ఇచ్చారు. అలాగే అందరం కలిసికట్టుగా పంచాయతీ అభివృద్ధికి పాటుపడదామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది ఉండాలని ప్రజలకు సమస్య రాకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరలక్ష్మి, ఉపాధి హామీ టి.ఏ, విఆర్పి భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-బెలగాం : మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా నూతన కార్యవర్గానికి 25వ తేదీ (ఆదివారం) ఉదయం 10.గంటలకు స్థానిక చర్చివీధిలో గల వేదాంత జూనియర్ కళాశాలలో ఎన్నికలు జరుగునని జిల్లా కన్వీనర్ విక్రమ్ అరుణ భాస్కర్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకు జిల్లా కన్వీనర్ గా విక్రమ్ అరుణ భాస్కర్ ఎస్ఎపిఈగా, పరిశీలకులుగా ఎంఎఎ ఎపి (ఎపి అసోసియేషన్) నుంచి చల్లా జగదీష్, బల్ల రమేష్ వ్యవహరిస్తారని తెలిపారు. మన్యం జిల్లాలో ఉన్న మాస్టర్స్ అథ్లెట్స్ అందరూ వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

త్వరితగతిన ఈపంట సర్వే కార్యక్రమం చేయాలి

తహసిల్దార్ అప్పలరాజు

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక వైటిసి కేంద్రంలో ఈ పంట సర్వే నమోదు కార్యక్రమం పై వ్యవసాయ శాఖ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది హార్టికల్చర్ సిబ్బంది తో తాసిల్దార్ అప్పలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఈ పంట సర్వే నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. రైతులు వ్యవసాయంలో పంటలు పండక నష్టపోయినట్లైతే ప్రభుత్వం వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీదేవి, హార్టికల్చర్ అధికారి వెంకట గణేష్, డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఆర్ ఐ వెంకటేష్, వీఆర్వోలు, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా విశ్వేశ్వరరాజును నియమించడం హర్షనీయం

పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందనడానికి నిదర్శనం ఈ నియామకం

ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్

విశాలాంధ్ర-చింతపల్లి : ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు నియమితులు కావడం హర్షనీయమని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జెల్లి సుధాకర్ అన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన విశ్వేశ్వర రాజును ఆ పార్టీ నాయకులు కూడా సురేష్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కూడా సుబ్రహ్మణ్యం లతో కలిసి పాడేరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుంది అనడానికి ఉదాహరణ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకొని నిలబడిన విశ్వేశ్వర రాజుకు, పార్టీ అధినేత ఇచ్చిన హామీ మేరకు 2024లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన విశ్వేశ్వర రాజుకు పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి మన్య ప్రాంతంలో ఎస్సీ సెల్ బలోపేతానికి మరింత అవకాశం కల్పించారన్నారు. అటువంటి అధినేత ఉన్న వైకాపాలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారికి వెండి హారం వితరణ

విశాలాంధ్ర-మక్కువ : మండలం శంబర గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత శ్రీ పోలమాంబ అమ్మవారు వనం గుడి అమ్మవారికి వెండి హారం దాతలు సమర్పించిరి. శంబర గ్రామ కాపరస్తులు శ్రీ అల్లు జగన్ వెంకటలక్ష్మి దంపతులు వారి కుమారులు అల్లు శివ- వందన, అల్లు శేఖర్ కుటుంబ సభ్యులు శ్రీ వనం గుడి అమ్మవారికి 1కేజీ 150 గ్రాములు తూకం గల వెండి హారమును సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు విలువగల వెండి హారమును ఈరోజు అనగా తే 24-8-2024 దిన సమర్పించిరి. ముందుగా వనం గుడి ఆలయంలో ప్రత్యేక పూజ జరిపించుకొని వేదమంత్రోచ్చారణతో వనం గుడి అమ్మవారికి వెండి హారం ను ప్రముఖ రుత్వికులు, ఆలయ ఆశాదీ లు అలంకరించడ మైనది. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ వి.వి. సూర్య నారాయణ గారు, ఆలయ ఆశాధీ లు, సిబ్బంది పాల్గొనిరి.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు పొందాలి

విశాలాంధ్ర-కురుపాం : సేంద్రియ వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందాలని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ధ్రువ కోరారు. శనివారం డిస్టిక్ రిసోర్స్ సెంటర్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాస్ కెవికె శాస్త్రవేత్తల బృందం మండలంలోని రస్తాకుంటుబాయి, పొడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరి పొలాలను పరిశీలించారు. వరిలో తామర పురుగులు ఆశించటం గమనించి నివారణకు వేపాకుల కషాయం పిచికారి చేయాలని సూచించారు. రైతులకు అమలుచేస్తున్న శ్రీ వరి సాగు పద్ధతులు గురించి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్తలు మండల అధికారి నాగేశ్వరరావు సచివాలయం సిబ్బంది జి మన్మథరావు రైతులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం పూర్తి చేయండి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ పెద్దగంగవరంలో నాడు నేడులో మంజూరు చేసిన పాఠశాల భవనం పనులు పూర్తి చేయకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దగంగవరం గ్రామంలో 1985 నుంచి ఎంపిపి పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం ఒకటి నుంచి 5వ తరగతి వరకు 45 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ విద్యార్థులకు ఒక్కటే పాఠశాల భవనం ఉండటంతో గత ప్రభుత్వ హయాంలో నాడు నేడులో కొత్త పాఠశాల భవనం నిర్మాణానికి రూ.30లక్షలు, పాత పాఠశాల మరమ్మత్తులు పూర్తి కాలేదు. కొత్త భవనం పనులు పూర్తి చేయకుండా రెండు భవనాలను అసంపూర్తిగా వదిలేశారని వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి పాఠశాల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.